## సంభంధమైన కట్టడపురాయి నెం: 146

# వాక్య శరీరము

## (Theophany)

"భూమి మీద మన గుడారమైన ఈ నివాసము శిధిలమై పోయినను, చేతి పనికాక దేవుని చేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని "యెరుగుదుము." (2 కొరింధీ 5:1)

చూడిండి, బైబిలులో సమస్తము ఒక త్రిత్వముగా యున్నది. మీకది తెలుసు. నేనన్నాను. "నీవు ఒక త్రిత్వమైయున్నావు, ఆత్మ, శరీరము, మనస్సు" (1 థెస్స 5:23) నీవు ఒక త్రిత్వములో జీవిస్తావు: వంటగది, మాట్లాడే గది, మరియు పడకగది. నీవు ఎనిమిదిలేక పది భిన్నమైన గదులను కలిగి యుండవచ్చు. అయితే పడకగదులు, ఆవిడిగాయంచేవి, కాని నీవు మూడుగధులలో మాత్రమే జీవిస్తావు. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ, ఒక త్రిత్వముగా యున్నది.

ప్రభువు యొక్క రాకడ కూడా త్రిత్వములో యున్నట్లుగా మనము కనుగొంటాము. ఆయన మొదటగా ఆయన వధువును విమోచించుటకు, రెండు, తరువాత ఆయనవధువున స్వీకరించుటకు వస్తాడు, తరువాత మూడు వధువుతో కలిసి వెయ్యేండ్ల పాలన గుండా ఏలుటకు వస్తాడు. రాజు మరియు రాణిగా, మీకు అది తెలుసు, సమస్తము ఒక త్రిత్వములో యున్నది. మనమును త్రిత్వములో యున్నాము. మనకు ఒక మర్త్యమైన శరీరమున్నది. ఒక మహిమపర్చబడిన శరీరమున్నది, ఒక పరలోకపు శరీరమున్నది. ఎదెనులో యున్నట్లుగానే మూడు దశలు మనలను తిరిగి మన పరిపూర్ణతకు తెస్తాయి. (1)

ఆయన మొదటి జీవి ఆత్మ, దేవుడు, సహజాతీతమైనవాడు, మంచిది, ఆ గొప్ప నిత్యుడైనవాడు, రెండవదిగా, ఆయన శరీరముగా తన్నుతాను నిర్మించుకొనుట ప్రారంభించెను. ఒక వాక్యశరీరములో, "అదే వాక్యముగా పిలువబడింది, ఒక శరీరము" (యోహాను 1:1-2) అప్పుడు ఆ రూపములో యుండగానే, ఆయన అబ్రహామును కలుసుకొనెను, మెల్కీసెదెకు గా పిలువబడెను (ఆది 14:13-20, హెబ్రీ 7:1-10). ఆయన వాక్య శరీరము రూపములో యుండెను. ఆయన వాక్యమై యుండెను.

వాక్యశరీరమనగా, (థియోఫని) అది ఏదో నీవు చూడలేనిదై యున్నది. అది తిన్నగా ఇక్కడేయుంటుంది, అయినను నీవు దానిని చూడలేవు. అది సరిగ్గా. సరే, టెలివిజన్ వలెయున్నది. అది మరొక పరిమాణములో యున్నది.

ఇప్పుడు, దేవుడు, అది ఆయన యొక్క సృష్టించే దశయై యున్నది. తరువాత శరీరములోనికి నిర్మించబడ్డాడు. యేసు (యోహాను 1:14) దేని నుండి? గొప్ప ప్రారంభము నుండి, (ఆత్మ) తరువాత వాక్యముగా యుండుటకు, దానినే బయటకు తెచ్చుటకు క్రిందికి వచ్చెను. వాక్యము ఇంకనూ దానికై అది, అది కేవలము, బయటకు పలుకబడింది, అదే ఎన్మర్ఫ్, తరువాత ఆయన శరీరముగా, పాపులమైన మన అందరికొరకు మరణమును రుచిచూచుటకు మర్త్యుడుగా, (యేసుగా), మరి యున్నాడు (2 కొరింథీ 5:16బీ హెబ్రీ 2:9-10)

ఇప్పుడు ఆయన ఆత్మా యొక్క కుమారులుగా మనము ఆయన గుణలక్షణాన్ని చూస్తాము. ఇంకనూ వాక్య పోలికలోని శరీరములోనికి మనము ప్రవేశించలేదు, ఈ శరీరము వాక్యమునకు లోనైయున్నది (మరియు మనము శరీరము యొక్క మార్పుకొరకు కనిపెట్టుచున్నాను (రోమా 8:23, ఫిలిప్పీ 3:20-21).

ఇప్పుడు, ఒక కుమారుడుగా నీకు మరియు ఆయనకు మధ్యయున్న తేడా యేమనగా, చూడండి, ఆయన ఆది నుండి, వాక్యముగా, ఒక ఎన్ మార్ఫ్ శరీరముగా యున్నాడు, అనగా తన పాత్రను నటించు వాడుగా మారినవాడు, తె.తా. దారుడు. ఆయన వచ్చి మెల్కీసెదకు అనే వ్యక్తి రూపములో జీవించియున్నాడు. అప్పుడు, తరువాత మనము ఇక ఎంత మాత్రము మెల్కీసెదకును గూర్చి ఎన్నడూ వినము. కారణమేమనగా ఆయన యేసు క్రీస్తుగా మరియున్నాడు. మెల్కీసెదెకు యాజకుడై యున్నాను (హెబ్రీ 7:1-28). కాని ఆయన యేసుక్రీస్తుగా మారాడు.

ఇప్పుడు, నీవు దానిని దాటవేసియున్నావు. ఏలయనగా ఆ రూపములో ఆయన అన్నిటిని ఎరిగియున్నాడు, మరియు నీవు ఇంకనూ దానిని ఎన్నడూ తెలుసుకొని యుండలేదు. నీవు ఆదాము వలె వచ్చావు, నావలె, శోధించబడటానికి నీవు గుణలక్షణము నుండి శరీరమునకు వచ్చావు (హెబ్రీ 12:4-11, 1 కొరింథీ 10:13) కానీ ఈ జీవితము. ఇక్కడ ముగించబడినపుడు, ఈ భూసంభమైన గుడారము

శిథిలమై పోయినను చేతి పనికాక దేవుని చేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్న దనియెరుగుదుము (2 కొరింథీ 5:1). అక్కడికే మనము వెళతాము, అదే హక్కమై యున్నది, ఇప్పుడు మనకు అది అర్థము కాదు. మనము ఎన్నడూ వాక్యముగా మారలేదు, మనము. మాంసపు మనిషిగా కేవలము మరి యున్నాము, వాక్యముగా కాదు.

చూడండి, అది దానిని తేటగా తేటపర్చుతుంది, నీవు ప్రారంభములో ఒక తలంపుగా యుండనిదే, నీవు ఎన్నడూ వాక్యముగా మారవు, అది దేవుని యొక్క ముందు నిర్ణయమును ఋజువు చేస్తుంది (రోమా 8:28-30) చూడండి? నీవు ఒక తలంపై యుంటే తప్ప, నీవు వాక్య ముగా యుండలేవు. నీవు మొదటగా, ఆలోచనలో యుండాలి.. -

"కాని నీవుచూడు, శోధనకు తాళుకొనుటకుగాను, నీవు నీ యొక్క వాక్య శరీరమును దాటవేసి వచ్చియున్నావు. నీవు శరీరములో క్రిందికివచ్చి, పాపము ద్వారా శోధించబడ.. వలసి యున్నావు (మత్తయి 4:1-11బీ 1 పేతురు 2:21), మరియు అప్పుడు, నీవు "నిలబడినట్టైతే," తండ్రిచేత నాకు అనుగ్రహించబడిన వారందరు, నా యొద్దకు వత్తురు మరియు అంత్యదినమున నేను వానిని లేపుదును. (యోహాను 6:37, 44) చూడండి, నీవు మొదటగా యుండవలసి యున్నావు.

జగత్తు పునాధికి ముందే అతని యొక్క పేరు గొర్రెపిల్ల యొక్క జీవ గ్రంధములో వ్రాయబడి యున్నది. తరువాత, దాని నుండి, ఆయన వాక్యముగా మారతాడు, వాక్య శరీరము, అది ప్రత్యక్ష మవుతుంది, మరలా అదృశ్యమవుతుంది. మరియు తరువాత ఆయన శరీరముగా ఎ మారి, మరలా తిరిగి వెనుకకు వెళ్ళిపోయెను. మరలా అదే దేహమును మహిమ పర్చబడిన స్థితిలోనికి తిరిగి లేపెను (లూకా 24:30-43), యోహాను 21:1-14, 1 తిమోతి 3:16).

అయితే నీవు ఆ వాక్య శరీరమును దాటవేసి, పాపము ద్వారా శోధించబడుటకు మాంసపు మనిషిగా మారావు (రోమా 3:23-24), మరియు అప్పుడు, ఈ భూ సంభంధమైన గుడారము శిథిలమైపోయినను, మన కొరకు ఇది వరకే మరొకటి కనిపెట్టు చున్నది. (2 కొరింథీ 5:1) మనము ఇంకా శరీరములుగా మారలేదు..

కాని, చూడు! ఈ దేహము దేవుని యొక్క ఆత్మను పొందినప్పుడు, అదినీలోయున్న అమరమైన జీవమై యున్నది, అది ఈ దేహమును దేవునికి లోపర్చుతుంది (రోమా 8:1) హల్లెలూయ! "దేవుని మూలముగా పుట్టినవాడు పాపము చేయడు, అతడు పాపము చేయజాలడు." (1 యోహాను 5:18) అక్కడే నీవున్నావు. చూడు, అది నీ దేహమును లోపర్చుతుంది. "ఓ, నేను సారాయి త్రాగుటను మానివేసినట్లైతే", అని నీవు చెప్పనవసరము లేదు. "నేను పలానా దానిని... " కేవలము క్రీస్తులోనికి రమ్ము, అప్పుడు అదంతా సమాప్తమయింది. చూడు కారణము నీశరీరము, ఆత్మకు లోబడుతుంది. అది ఇక ఎంతమాత్రము లోకకార్యములకు లోనుకాదు, అవి చనిపోయినవి (రోమా 6:1-14), అవి మృతమై పోయినవి నీ పాపములు బాప్తిస్మములో సమాధి చేయబడినవి, మరియు నీవు క్రీస్తులో నూతన సృష్టిగా మారావు (2 కొరింధీ 5:17) నీ శరీరము ఆత్మకు లోబడుచు, సరియైన జీవితము జీవించుటకు ప్రయత్నించు చున్నది.

అప్పుడు, ఒక మనిషి పరలోకము నుండి తిరిగి జన్మించినపుడు, అతడు క్రీస్తులో ఒక ఆత్మ బిడ్డగా మారతాడు (1 కొరింధీ 3:1-2, యోహాను 3:3-8). మరియు, అప్పుడు, ఈ మాంసవస్త్రము రాలిపోయినప్పుడు, అక్కడ ఒక సహజమైన, వాక్య శరీరమున్నది, చేతులతో చేయబడినదికాదు. స్త్రీ ద్వారా జన్మించినది కాదు, అదేమనగా మనము దానిలోనికి వెళతాము. తరువాత ఆ శరీరము తిరిగి వచ్చి, మహిమ శరీరమును తీసుకొంటుంది. "ఈ భూ సంభంధమైన గుడారము శిధిలమై పోయినను, ఈ భూసంభంధమైన శరీరము మనము మరొక దానిని కలిగి యున్నాము" (2 కొరింధీ 5:1), చూడండి, మనము దానిని దాటవేసి, ఒక గుణలక్షణముగా, తిన్నగా దేవుని నుండి వచ్చాము, ఆదాముకు జరిగియున్నట్లుగా పాపము ద్వారా శోధించ బడటానికి, పరీక్షించబడటానికి, శరీరముగా వచ్చాము. కాని ఆయన వాక్య పరీక్ష ముగించబడినపుడు, జగత్తు పునాధికి ముందే మనకొరకు సిద్ధపర్చిన, శరీరములోనికి మనము తీసుకొని పోబడతాము. తిన్నగా క్రిందికివచ్చి, ఇక్కడ శోధించబడటానికి మరియు పరీక్షించబడటానికి, ఆ వాక్యమును మనము దాటవేసి ఇక్కడకు వచ్చియున్నాము. మనము దాని గుండా వచ్చియుంటే, ఇక్కడ మనకు ఎన్నడూ శోధన యుండేది కాదు, మరియు మనము అన్ని విషయములను ఎరిగి

యుండే వారము. ఆ కారణమును బట్టియే యేసు అన్ని విషయములను ఎరిగి యుండెను. కారణము ఆయన. శరీరముగా మారుటకుముందు, ఆయన వాక్యమై యుండెను.

తరువాత మనము వాక్యముగా మారతాము. ఇక్కడ మనము వాక్యపు పోలికలోనికి నిర్మించబడతాము (1 కొరింధీ 15:49,1యోహాను 3:23) వాక్యములో పాలుపొందు వారముగా, వాక్యముపై బుజిస్తూ, ఆది నుండియూ మనము ముందుగా నిర్ణయించబడిన వారమైయున్నాము, నీవు నీ ప్రయాణమును ప్రారంభించినపుడు, ఆది నుండియూ నీవుఎ కలిగియున్న, ఆచిన్న జీవపు నిప్పు రవ్వను నీవు చూస్తావా, మీలో అనేక మందికి అది గుర్తుంటుంది. నీవు ఈ సంఘములో చేరావు మరియు ఆ సంఘములో చేరావు, నీవు దీనిని మరియు దానిని ప్రయత్నించావు, ఏదియు నిన్ను తృప్తి పర్చలేదు. అది నిజము. కాని ఒక దినమున నీవు దానిని సరిగ్గా గుర్తించావు. నిజము

అప్పుడు, దేవుని యొక్క వాక్యమే పక్షిరాజు యొక్క ఆహారమై యున్నదని, నీవు గుర్తించిన తరువాత, అప్పుడు నీవు ఇతర వాటిని విడిచి పెట్టియున్నావు. నీవు సజీవ దేవుని యొక్క సజీవమైన పోలికలోనికి నీవు రూపుదిద్దబడి యున్నావు. (రోమా 8:29). నీవు నీ యొక్క వాక్యశరీరము నుండి విన్నావు. ఈ భూసంభంధమైన గుడారము శిధిలమైపోయినను, మనకొరకు మరొకటి కనిపెట్టుచున్నది...

నీవు భూమి మీద ఒక దేవుని యొక్క గుణలక్షణముగా వ్యక్తపర్చ బడి యున్నట్లైతే, “నీవు ఈ లోకమును విడిచిన తరువాత నీ కొరకు కనిపెట్టుచున్న మరొక శరీరమును నీవు కలిగియున్నావు.” (యోహాను 14:1-3), అక్కడ వారు, రూపాంతరపు కొండ మీద, వారి యొక్క వాక్య శరీరముతో నిలబడి యున్నారు. కారణము, దేవుని వాక్యము ఎవరి యొద్దకు వస్తుందో, వారు ప్రవక్తలై యున్నారు (మత్తయి 17:4-8).

సమూయేలు చనిపోయి, పాతి పెట్టబడి, సమాధిలో క్రుళ్ళి పోయిన తరువాత అతని ప్రవక్త యొక్క వస్త్రములతో, అతడు అక్కడ గుహలో నిలబడి యున్నాడు, మరియు అతడు ఇంకనూ ప్రవక్తయై యున్నాడు, ఆమెన్, ఏలయనగా అతడన్నాడు,

"నీవు దేవునికి శత్రువుగా మారుట నేను చూడగా, నీవు ఎందుకు నన్ను నా విశ్రాంతి నుండి పిలిచి యున్నావు?" (1 సమూయేలు 28:14-19). అతడు ప్రవచించుటను చూడండి. "రేపు ఈ వేళకు, నీవు నాతో యుంటావు," అతడు ఈ శరీరము నుండి వెళ్ళి పోయినను, అతడు ఇంకనూ ప్రవక్తమై యున్నాడు.

చూడండి, అతడు ఇక్కడ వాక్యములో భాగమైనాడు, మరియు అతడు ఈ శరీర జీవితము నుండి, జగత్తుపునాధికి ముందే అతని కొరకు సిద్ధపర్చబడిన దేహములోనికి తిరిగి వెళ్ళిపోయాడు. అతడు వాక్య శరీరములో ప్రవేశించాడు, అది వాక్యమైయున్నది. మీకు అది అర్థమైనదా? విశ్వాసులందరు ఇక్కడ నుండి తిరిగి, అక్కడికే వెళతారు.

ఇప్పుడు, మెల్కీసెదెకు యొక్క నిజమైన ప్రత్యక్షత దృశ్యములోనికి వస్తుంది. ఏమిటి? ఆయన దేవుడై యున్నాడు, వాక్యము, జగత్తుపునాదికి ముందే, దేవుడు, వాక్యము. ఏలయనగా, ఆయన ఆవిధముగా యుండవలసి యున్నాడు, ఆయనవలె ఎవ్వరును అమర్త్యులుగా ఉండజాలరు. చూడండి, నేను తల్లిని, తండ్రిని కలిగి యున్నాను. "కాని ఈ మనిషికి తండ్రిలేదు. తల్లి లేదు". (హెబ్రీ 7:10) యేసు ప్రారంభించిన సమయమున్నది, ఈ మనిషికి ప్రారంభలేదు. యేసుతన ప్రాణమును ఇచ్చాడు, ఈ మనిషి ఇవ్వలేక పోయాడు, కారణము ఆయన జీవమై యున్నాడు. మరియు అది ఎల్లవేళలా ఒకే వ్యక్తియై యున్నాడు దేవుడు నీకు దానిని బయలపర్చు తాడని నేను నమ్ముతాను. ఎల్లవేళలా ఆయన అదే వ్యక్తియై యున్నాడు.

మోషే ఆయనను చూసియున్నాడు (నిర్గమ 33:2) ఆయన ఒక వాక్యశరీరము గాడు యుండెను. మోషే దేవుని చూడాలనుకొన్నాడు. ఆయన స్వరమును అతడు విన్నాడు. అతని తోమాట్లాడుటను విన్నాడు. ఒక పెద్ద అగ్ని సంభముగా, అక్కడ ఆయనను ఒక పొదలో చూశాడు. అతడన్నాడు. నీవు ఎవరవు? నీవు ఎవరవో నేను తెలుసుకొనగోరు చున్నాను, నీవు నన్ను చూడ నిచ్చినట్లైతే, నేను నీముఖమును చూడగోరు చున్నాను".

ఆయన అన్నాడు, "ఏమనిషియునాముఖమును చూడలేదు, నేను నా చేతిని నీ కన్నుల పైయుంచి, నేను దాటిపోతాను. మరియు నీవు నా వీపును చూడవచ్చు..

కాని నా ముఖమును చూడలేవు." చూడండి? ఆయన ఆలాగున చేసినపుడు, అది ఒక మనిషి వీపువలె యుండెను. అది ఒక వాక్యశరీరము, అప్పుడు వాక్యము మోషే యొద్దకు వచ్చింది. "నేను ఉన్నవాడను", అది వాక్యమై యున్నది. ఒక మండుచున్న పోదలో వాక్యము మోషే యొద్దకు వచ్చెను, "నేను ఉన్నవాడను", (నిర్గమ 3:3-14).

ఆయన ఒక మనిషిగా సింధూర వృక్షము క్రిందయున్న అబ్రహాము నొద్దకు వచ్చెను (ఆది 18:1-3). ఇప్పుడు అక్కడ చూడండి. ఆయన ఎందుకు వచ్చాడు? అబ్రహాము, వాగ్దానముతో మరియు రానైయున్న కుమారుని వర్తమానముతో యున్నందున, అతడు దేవుని వాక్య ప్రవక్త, దేవుని యందు విశ్వాసముంచినవాడు. మరియు దానికి భిన్నమైన దేనినైనను అతడు లేనట్లుగానే పిలిచెను (రోమా 4:16-21). వాక్యము ఎంత పరిపూర్ణముగాయున్నదో చూడండి? వాక్యము ప్రవక్త యొద్దకు వచ్చింది, చూడండి, అక్కడ దేవుడు వాక్య శరీరములో యున్నాడు. మరియు బైబిలు చెప్పింది, "వాక్యము ప్రవక్తమొద్దకు వస్తుంది". (ఆమోసు 3:7) మరియు ఇక్కడ వాక్యము, వాక్య శరీరములో యున్నది.

ఇప్పుడు నీవంటావు, "అది దేవుడై యున్నాడా?" అబ్రహాము అది దేవుడై యున్నాడని చెప్పాడు. ఆయన పేరును అతడు చెప్పాడు. ఆయన్ను ఎలోహిం అనిపిలిచాడు. ఇప్పుడు ఆది కాండము 1:1లో, నీవు దానిని కనుగొంటావు, "ఆది యందు ఎలోహిం భూమ్యాకాశములను సృజించెను". ఆది 18:1-3లో మనము కనుగొనే దేమంటే, అబ్రహాము ఈ వ్యక్తిని....ఆయన అక్కడ కూర్చొని అతని తో మాట్టాడాడు, మరియు శారా ఆయన వెనుక ఏమి తలంచుచున్నదో, అతనికి చెప్పాడు (ఆది 18:9-15). అబ్రహాము అన్నాడు. అది ఎలోహింయై యున్నాడు. ఆయన వాక్య శరీరము రూపములో యున్నాడు. మీకు అది అర్థమైనదా?

మరలా గమనిచండి, అబ్రహాము ఇంటికి వెళ్ళకమునుపు మెల్కీసెదెకు అతని కలుసు కొన్నాడు. ఎలాటి రమ్యమైన మాధిరిని మనము ఇక్కడ కలిగియున్నామో! యుద్ధము సమాసమైన తరువాత, అబ్రహాము ఇంటికి వెళ్ళక మునుపు, మెల్కీసెదెకు అతనిని కలుసు కొన్నాడు. (14:13-20).

మనము గృహమునకు వెళ్ళకముందు, మధ్యాకాశములో మనము యేసును కనుగొంటాము. అది నిజము. 1 థెస్స 4:13-17 మనకు దానిని చెపు తుంది. కారణము, మనము మధ్యాకాశములో ఆయనను కలుసుకొంటాము". సాయం కాలమున చల్లపూట, రిబ్కాపాలములో, ఇస్సాకును కలుసుకొనుటకు రమ్యమైన మాధిరియై యున్నది. (ఆది 24:6-7) ఈ మాధిరులన్నీ, పరిపూర్ణమైనవి.

ఒక బిడ్డ ఈ లోకములో జన్మించి దాని మొదటి శ్వాసను పీల్చిన వెంటనే, అది ఒక జీవించు ఆత్మగా మారుతుంది. చూడండి? కారణము ఈ భూసంభంధమైన శరీరము, ఈ లోకములోనికి జన్మించిన వెంటనే, దానిని పట్టుకొనుటకు ఒక ఆత్మసంభంధమైన శరీరము, ఒక పరలోకపు శరీరము అక్కడయున్నది. ఈ ప్రకృతి సంభంధమైన శరీరము రాలిపోయిన ఎ వెంటనే, అక్కడ ఒక పరలోకపు గుడారము దాని కొరకు కనిపెట్టు చున్నది. "ఈ భూసంభందమైన గుడారము శిథిలమైపోయినను, అక్కడ ఒక పరలోకపు గుడారము కనిపెట్టుచున్నది." ఒక చిన్నబిడ్డ భూమి మీదకు శరీరములో పడిన వెంటనే, అక్కడ ఒక ఆత్మ సంభంధమైన శరీరము, దానిని స్వీకరించుటకు కనిపెట్టనున్నది. ఈ సహజ శరీరము రద్దయిన వెంటనే, అదిగో అక్కడ ఒక ఆత్మసంభంధమైన శరీరము కనిపెట్టుచున్నది, ఒక వాక్య శరీరము అని మనము పిలుస్తాయి, ఒక వాక్యశరీరము (3) క్రైస్తవులారా, అది మీ కొరకు ఎదురు చూస్తున్న శరీరమైయున్నది. జీవము దీనిని విడువగానే, నీవు ఆదేహములోనికి వెళతావు. ఈ భూసంభంధమైన గుడారము దర్దయిన వెంటనే మన కొరకు ఒకటి ఇది వరకే ఎదురు చూస్తున్నది. ఒక వాక్య శరీరము.

పేతురు ప్రార్థిస్తూయుండగా ఒక రాత్రి అతడు ఆ అనుభవమునే కలిగి యుండెను (అ.కా. 12:1-17). అదే వెలుగు కట్టడములోనికి వచ్చి అతని ముందు తలుపులను తెరచినది, మరియు వీధిలోనికి వెళ్ళి యున్నది. పేతురుతాను కలకన్నట్లుగా తలంచాడు, అతడు ఎంతగానో అభిషేకించబడ్డాయి. ఏమి సంభమించి యున్నదో అతడు ఎరుగలేదు. అతడున్నాడు. నేను మేల్కొన్నానా? కాని నేను వీధిలో బయట యున్నాను." అతడు జాన్ మార్క్ యొక్క గృహమునకు వెళ్ళాడు. ఒక చిన్నపాప తలుపును తెరచియున్నది, వారు ప్రార్ధనా కూటములోయున్నారు. "ఓ" ఆమె అన్నది, "ఇదిగో పేతురు ఇక్కడే యున్నాడు". అతడు చెరసాల నుండి బయటకు రావాలని మీరు ప్రార్ధిస్తున్నారు. ప్రభువు ఆయనను విడిపించాడు"..

"ఓ", వారన్నారు. "ప్రార్ధనలో ముందుకు వెళ్లండి," ఓ, దేవా, ఆయనను విడిపించుము. "ఎందుచేత", ఆమె అన్నది, "అతడు తలుపునొద్ద నిలబడి తట్టు చున్నాడు.. పేతురు తలుపును తట్టుచునేయున్నాడు." నన్ను లోనికిరానివ్వండి." "ఓ" ఆమె అన్నది. "అది పేతురు". ఆదినములలో వారు ఒక చిన్న అడ్డ కొయ్యను కలిగియుండి, ఒక చిన్న మూతను ఉంచుతారు. నీవు దానిని లేపి బయటకు చూస్తావు. నీ యొక్క అతిథి లోనికి వచ్చుటకు ముందు నీ తలుపును ఎవరు తట్టుచున్నారో ముందు నీవు తెలుసుకొన వలసియున్నది. కారణమేమనగా, వారు దొంగలను కలిగియున్నారు, నీవు తలుపును  తెరిచినట్లైతే వారు నిన్ను చంపుతారు. కాబట్టి వారు తలుపు తెరిచారు. ఆమె అన్నది. "అది పేతురు

పేతురు చనిపోయియున్నాడని వారను కొన్నారు. ఈ పాత శరీరము రద్దైపోయింది. కొన్ని దినములలో వారు దానిని సమాధి చేస్తారు. "అతడు తన దూతలోనికి ప్రవేశించాడు..... లేక అతని మహిమపర్చబడిన... మహిమ పర్చబడిన శరీరము కాదు, కాని అతని వాక్య శరీరము ఇది వరకే సిద్ధపర్చబడిన శరీరము, అది ఒక మనిషి రూపములో యున్నదా, "వచ్చి, తలుపు తట్టు చున్నాడు. ఆమె అన్నది, అది పేతురు. అతడు అక్కడ నిలబడి యున్నాడు". అతడు తలుపు తీసిలోనికి వచ్చాడు. అక్కడ అతడు యున్నాడు, ఇప్పుడుఎం పేతురు ఈ వెలుగు ద్వారా విమోచించ బడ్డాడు. (5)

ఇప్పుడు దేవుని నుండి బయలు వెళ్ళినదే లోగోస్, అది వాక్యము, ఇదంతయూ ఒక శరీరము ఆకారములోనికి నిర్మించబడుట ఆరంభమైనది. ఈ శరీరము యొక్క ఆకారము లోగోస్, అది దేవుని నుండి బయలు వెళ్ళినలోగోస్, (అనగా వాక్యము తె.తా. దారుడు) మరొక మాటలో దానికి ఒక చక్కని మాట, అదేవాక్య శరీరము అని మనము పిలుస్తాము. వాక్యశరీరము (థియోపనీ) మహిమ పర్చబడిన ఒక మానవ శరీరముగా యున్నది. అది ఖచ్చితముగా రక్తమాంసముల వంటి దేహము కాదు, అది దాని యొక్క మహిమ పర్చబడిన దశలో యుంటుంది, అయితే అది ఒక రూపములో యున్న మానవశరీరమై యున్నది, అది తినదు, త్రాగదు కాని అది ఒక శరీరమై యున్నది, ఈ శరీరమును మనము విడిచి పెట్టిన వెంటనే, మరొక శరీరము మన కొరకు కనిపెట్టుచున్నది. ఇప్పుడు, అక్కడ మనము దానిలో ప్రవేశిస్తాము.

ఆరకమైన శరీరమునే దేవుడు కలిగియున్నాడు. కారణము ఆయన అన్నారు. “మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము.” (ఆది 1:26)

ఇప్పుడు, మనిషి ఆ శరీరముగా మారినపుడు, అతడు చేపలమీద, ఆకాశ పక్షులు మీద, మరియు పొలములోని జంతులమీద అతడు నియంత్రణను కలిగి యుండెను. తరువాత భూమిని సేధ్యపరుచుటకు అక్కడ నరుడు లేడు.” (ఆది 2 అ.) ఆయన పురుషుని మరియు స్త్రీని తయారు చేసెను, అయినను భూమిని సేధ్యపర్చుటకు అక్కడ ఏమనిషియు లేడు.

అప్పుడు దేవుడైన యెహోవా నేల మందితో నరుని సృజించెను (ఆది 2:7) మరియు ఈ భూసంభంధమైన శరీరము, జంతు జీవము యొక్క పోలికలో యుండెను, మరియు అది ఒకే రకమైన పధార్ధము నుండి తయారు చేయబడినది. ఒక గుఱ్ఱము వలె, లేక ఒక కుక్కవలె, సరిగ్గా ఒకే రకమైన పధార్ధముతో నీ శరీరము తయారు చేయబడినది, అది కాల్షియం, పోటాష్, పెట్రోలియం, కాస్మిక్ లైట్ నుండి తయారు చేయబడింది. మాంసమంతయూ ఒకే మాంసము వలె లేదు, అదిభిన్నమైన మాంసముగా యున్నది. అయితే అది భూమి యొక్క దూళి నుండి తయారు చేయబడినది, అది అక్కడ నుండి యేవచ్చింది. (1 కొరింధీ 15:38-41).

అయితే, మనిషికి మరియు జంతువునకు మధ్యయున్న తేడాయేమనగా, మనిషిలో దేవుడు ఒక ఆత్మను యుంచాడు, మరియు ఆయన దానిని జంతువులో యుంచలేదు. కారణమేమనగా, మనిషిలో యున్న ఆత్మయే, ఆ వాక్యశరీరమై యున్నది (థియోఫనీ) (6)

దేవుడు, ఆది యందు ఆత్మయై యుండెను. మరియు అహోదు దేవుని నుండి, లోగోస్ బయలు వెళ్ళింది, లేక థియోఫని (వాక్యశరీరము, తె.త.దారుడు) ముందుచాయలో దేవుని యొక్క కుమారుడిగా పిలవబడ్డాడు. (సామెతలు 8:22-31) కనీసము ఆయన క్రీస్తు “యేసులో రాకముందు, ఆయన మాంసశరీరములో భూమి మీదకు వచ్చాడు. ఇహోదు దానిని ఎవమరొక సారి గ్రమింగండి, సోదరుడా. నేను దానిని మీకు బుజువు చేస్తాను.

అప్పుడు, ఆవాక్య శరీరము, శరీరముగా తయారు చేయబడాలి. మరొక వ్యక్తికాదు. కాని అదేవ్యక్తి మరణపు ముల్లును తీసివేయుటకు శరీరముగా మారవలసియుండెను. ఒక తేనె టీగ వలెవాడు కుట్టినపుడు, అది ఒక ముల్లును విడిచి పెడుతుంది. మానవశరీరములో అది పాపము యొక్క మరణమును బట్టి, వాడు ఒక ముల్లును ఉంచగలిగాడు. కాని, సోదరుడా.. వాడు ఇమ్మాను యేలు దేహమును కుట్టినపుడు, వాడు వానిముల్లును పోగొట్టుకొనెను (1 కొరింథీ 15:54-57) అవునండి. వాడు ఘీంకారము చేయగలడు, కాని వాడికి ఎంత మాత్రము ముల్లులేదు. (8)

ఒక నిజమైన యథార్థమైన, ప్రేమ యొక్క ఆత్మ యున్నదని మనము ఎలాతెలుసు కొనగలము. అక్కడ నమ్మకత్వము యొక్క నిజమైన ఆత్మయున్నది. అక్కడ యథార్థత యొక్క నిజమైన యథార్థమైన ఆత్మయున్నది. మీలో ఎంతమందికి అది తెలుసు? మనకు అది తెలుసు. మనము దానిని చూస్తాము. మంచిది, అది ఆ యూటయే, దేవుడై యున్నాడు. (8) ఆదిముందు దేవుడు ఆత్మయై యున్నాడు, మరియు మంచితన మంతటికి, కృపకు, శక్తికి, మరియు ప్రేమ యొక్క మంచి విషయములన్నిటికి, ఆయన అన్నిటికి ఊటయై యున్నాడు, దేవుడే ఆ ఊటకు కేంద్రమై యున్నాడు. మరియు అప్పుడు దేవుని నుండి బయలు వెళ్ళిన లోగోస్, ఆది యందు మనము పిలిచినట్లుగా ఒక మహిమ శరీరముగా మారింది, లేక సహజాతీతమైన శరీరము, దేవుడు గాలివంటి వాడు కాదు, కాని ఆయన ఒక శరీరములో యున్నాడు. ఆయన దాటిపోవు చుండగా, ఆయనను చూసి యున్నాడు, మరియు అది ఒక మనిషి యొక్క వీపువలెయున్నది. తరువాత అదేవాక్య శరీరము, శరీరధారియై మన మధ్య నివశించాడు. మరియు తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటివి! క్రీస్తు (యోహాను 1:14-18). (9)

ఆది యందు అది ఆలాగునే యుండెను. ఆయన గొప్ప ఆత్మయైయుండెను, యథార్థత అంతటికి, సమాధానమంటికి, అక్కడ ఊటగాయున్నాడు. ఈ ఊటలో సమస్తము శుద్ధమైనదై యుండెను అది ఒక శరీరమును, ఒక వాక్య శరీరమును, నిర్మించుట ప్రారంభించెను. ఆ విధమైన శరీరములోనికి మనము వెళతాము. మహిమ పర్చబడిన శరీరము కాదు, కాని ఒక దేవదూత వంటి శరీరము, ఒక ఆకారమును, రూపమును కలిగి యుంటుంది.

నేను ఒక చెట్టును చూసిన ప్రతిసారి, నేననుకొంటాను, "ఆ చెట్లు వ్యతిరేకముగా యున్నది. అక్కడ ఒక సరియైనదియున్నది". ఆ చెట్టు ఒక దానినుండి తయారుచేయ బడింది. ఒక జ్ఞానము దానిని తయారు చేసింది. ఈ భూమి అంతా చేసేదేమిటంటే, పరలోక సంభంధమైన దానిని ప్రతిభింభించు చున్నది. బైబిలు చెప్పింది (హెబ్రీ 8:3-5). అక్కడ ఒక నశించిపోయే చెట్టు యున్నట్లైతే అక్కడ మహిమలో ఒక నశించిపోని చెట్టు యున్నది. ఆ రీతిగా నేను ఒక ప్రియమైన యవ్వన జంటను, ఒక పురుషుడు అతని భార్య, తియ్యని హృదయములు వీధి గుండా నడుచుటను నేను చూస్తాను. అది దేనిని ప్రతిభింభిస్తుంది? ప్రభువు నామము సన్నుతించ బడును గాక! అక్కడ పరలోకములో యున్న ఒకటి ఎన్నడూ నశించదు. ఈ భూసంభంధమైన గుడారము శిధిలమైపోయినను, మన కొరకు ఒకటి ఇది వరకే కనిపెట్టు చున్నది, "వాక్య శరీరము", (10)

బ్రదర్ బ్రెన్‌హాం కు వేయబడిన ప్రశ్న: జన్మ నుండి మరణము వరకు ప్రతి వ్యక్తితో నిలిచి యుండే దూతను గూర్చి వివరించండి. 'ఇప్పుడు, అక్కడ ఒక దూత యున్నది, కాని ఈ ప్రభువు దూతలను ప్రతి ఒక్కరు కలిగి యుంటారని అది వాగ్దానము చేయబడలేదు. విమోచించబడిన వారు మాత్రమే దూతలను కలిగి యుంటారు. మీకు అది తెలుసా? ఆయనకు భయపడు వారి చుట్టూ ప్రభువు యొక్క దూతలు కావలిగా యుంటారు.

ఇప్పుడు, దూతలు వర్తమానికులై యున్నారు. అది ఎంతో పరిపూర్ణముగా యుండుటను మీరు గమనించాలని నేను కోరుచున్నాను, మరియు మందు నిర్ణయమును నేను మీకు బుజువు చేస్తాను. ఒక తల్లిని గమనించండి, ఆమె ఎల్లప్పుడు ఎంతో క్రూరముగా, ఆల్పముగా యుంటుంది, కాని సరిగ్గా బిడ్డ జన్మించక ముందు, ఒక విధమైన దయాగుణము ఆమెలోనికి వస్తుంది.

ఆమె తల్లి కాబోతుండగా, మీరు ఎన్నడైనా ఒక తల్లిని గమనించారా? అక్కడ ఆమెను గూర్చి ఒక మాధుర్యమైనది యున్నది. దానికి కారణము ఏమనగా ఆ చిన్నదూత, ఆ చిన్న ఆత్మ, ఈ లోకమునకు వచ్చుటకు సిద్ధముగా యున్న ఈ చిన్న శరీరమునకు, ఒక చిన్న వర్తమానికుడై యున్నాడు. మరియు అప్పుడు, ఈ చిన్న

దూత శరీరములోనికి వస్తుంది. (అది భూమి యొక్క చిన్నదూత, దేవుని చేత నిర్దేశించబడిన ఒక ఆత్మ ఈ దేవామును తీసుకొొంటుంది. తరువాత ఆ చిన్నబిడ్డ ఒక ఎంపికను కలిగి యుండవలసి యున్నది. అది దాని నిర్ణయమును చేస్తుంది. తరువాత అది సంభవించినప్పుడు, అప్పుడు యెహోవా దూత, ఇప్పుడు ఒక ఆత్మ సంభంధమైన శరీరముగా లోనికి వస్తుంది, అది నిత్యమైనది.

ఇది చనిపోవుచున్న శరీరములో, ఒక చినిపోవుచున్న అత్యమైయున్నది. అయితే ఇప్పుడు, నీవు ఒకేసారి రెండు శరీరములలో ఉండలేవు, ఇప్పుడు, ప్రభువు యొక్క స్వభావము.... నీవు తిరిగి జన్మించినపుడు (1పేతురు 1:23) ఆ చిన్న బిడ్డవలె, నీవు భౌతికముగా జన్మించలేదు, కాని ఏమి సంభవించింది, దేవుని యొక్క ఆత్మ సంభంధమైన జన్మ నీ హృదయములోనికి వచ్చింది, అక్కడ ఒక పరలోకపు శరీరము, ఆ ఆత్మను స్వీకరించుటకు ఎదుగుచున్నది. మరియు ఈ దేహమును జీవము విడిచి పెట్టినప్పుడు, అది ఆ దేహములోనికి వెళుతుంది. సరిగ్గా ఆశరీరము భూమికి హాజరు పర్చబోవు చుండగా, శరీరములోనుండి ఆత్మ బయటకు వెళ్ళినపుడు, ఆ ఆత్మలోనికి వస్తుంది. అక్కడ ఒక శరీరము ఎదురుచూస్తున్నది. ఏలయనగా ఈ భూ సంభంధమైన గుడారము శిధిలమై పోయినను, మరొకటి మన కొరకు ఇది వరకే కనిపెట్టుచున్నది.

Reference:

[1]"Abraham" (60-0803), par. E-39
[2]"Who Is This Melchisedec" (65-0221E), par..57-58,64-71,78-80, 88-89, 92,95-102,109
[3]"Questions & Answers" (61-0112), par. 330
[4]"Thirsting For Life" (57-0630), par. 12
[5] "Hebrews Chapter 3" (57-0901M), par. 82-90
[6] "Hebrews Chapter 2 Part:3" (57-0828), par.278-279
[7]"Hebrews Chapter 4" (57-0901E), par. 132-133, 146-148
[8]"Life" (57-0602), par. E-21
[9]"We Would See Jesus" (57-0516), par. E-15
[10]"Questions & Answers" (64-0830E), Q-No, 381, par. 52-53, 57-58

Spiritual Building-Stone No. 100 (New 2016) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) Mylavaram Krishna Dist, A.P.Pin-521 230.
Cell: 8919519207
email: dkattupalli@gmail.com